కురవి: కందికొండ గుట్ట వద్ద బారులు తీరిన భక్తజనం

మహబూబాబాద్ రూరల్ : శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు

కురవి: భక్తులతో నిండిపోయిన కురవి వీరభద్రస్వామి ఆలయం

కురవి: మూలవిరాట్‌కు పూజలు నిర్వహిస్తున్న పూజారులు


కురవి: కందికొండ గుట్టపై ఉన్న గర్భగుడి ఆలయ శిఖరంపై వెలిగిన అఖండ దీపం

ఇనుగుర్తి :సామూహిక వ్రతాల్లో పాల్గొన్న భక్తులు

కేసముద్రం : పూజలు చేస్తున్న భక్తులు

కేసముద్రం: శివలింగం ఆకృతిలో ఏర్పాటు చేసిన దీపాలు

నర్సింహులపేట ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు


దంతాలపల్లి: పెద్దముప్పారం రుద్రాక్షలతో అలంకరించిన శివలింగం

కందగిరి..జనసంద్రం

- పోటెత్తిన భక్తులు
- గోవిందనామస్మరణతో కందికొండ
- జిల్లావ్యాప్తంగా ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పూజలు

కురవి, నవంబర్ 15: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కురవి మండలంలోని కందికొండ శివారులోని కందగిరి పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి కల్యాణ జాతర కనులపండువగా జరిగింది. కందగిరి క్షేత్రం భక్త జనసంద్రమైంది. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ దంపతులు గుట్ట కిందిబాగాన పూజలు చేశారు. శుక్రవారం రాత్రి స్వామి వారి కల్యాణం ఆలయ అర్చకులు పురుషోత్తమాచార్యులు, నర్సింహాచార్యులు, కృష్ణమాచార్యులు, తులసీ భారతిల వేదమంత్రోచ్ఛరణ నడుమ నిర్వహించారు. కందగిరి భక్తజనుల గోవింద నామస్మరణతో మార్మోగింది. భక్తులు స్వామివారిని దర్శించుకొని తన్మయత్వం పొందారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పర్వతంపైకి ఎక్కే మార్గంలో వెలిసి ఉన్న వేంకటేశ్వరస్వామిని దర్శించకొని, అటు నుంచి శిఖరంపైకి వెళ్లారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ పర్యవేక్షణలో స్థానిక సీరోలు ఎస్సై నగేశ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. భక్తులు కోనేటి నీటిని తాకి, స్వామివారి దర్శనం చేసుకున్నారు. జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నాలుగు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం వెలిగించినట్లుగానే అఖండ దీపం స్వామి వారి ఆలయ శిఖరంపై పూజారులు వెలిగించారు. అఖండ దీపం చూసిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరించారు. గుట్ట దిగువ బాగాన విప్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ దంపతులు పూజలు చేశారు. రానున్న జాతర వరకు కందికొండ గుట్టను మరింత పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

కిటకిటలాడిన ఆలయాలు

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో మార్మోగాయి. పరమశివుడిని దర్శించుకొని అర్చనలు, అభిషేకాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కురవి మండలంలోని వీరన్న ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. కందికొండ జాతరకు వెళ్లే భక్తులు భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయంలోని శివలింగాల వద్ద, ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన తులసి చెట్ల వద్ద దీపాలను వెలిగించి తరించారు.

తొర్రూరు పాటిమీద ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకల్లో భక్తులు

గంగారం: గంగమ్మ ఆలయంలో శివుడి వద్ద దీపాలు వెలిగించి,పూజలు చేస్తున్న మహిళలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED TELECALLERS

jobs Apply Now!

★URGENT REQUIREMENT for ICICI HDFC AXIS INDUSIND BANK'S DSA PERSONAL LOANS EXPERIENCE AND FRESHER FEMALE TELE-CALLERS SALARY+INCENTIVESJOB LOCATION: HANAMKONDA, CONT: +91 9398286149.
NTW-7705

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కందికొండను పర్యాటకంగా అభివృద్ధి చేస్తా

రాష్ట్ర టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రమేశ్‌రెడ్డి

కురవి, నవంబర్ 15 : మండలంలోని కందికొండ గుట్టను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కందికొండ గుట్ట వద్ద జరుగుతున్న జాతరకు హాజరై, వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో దిగువబాగాన పూజలు చేశారు. ఆయన వెంట విప్ రాంచంద్రూనాయక్, ఎంపీ బలరాంనాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వీరభద్రం, ఇస్లావత్ సుధాకర్, సతీశ్, శ్రీధర్, అనిల్ పాల్గొన్నారు.


కురవి: జాతరకు వచ్చిన రమేశ్‌రెడ్డిని స్వాగతిస్తున్న ఎంపీ

ఉద్రిక్తతల నడుమ అంత్యక్రియలు

బయ్యారం, నవంబర్ 15: ఆత్మహత్యకు పాల్పడి చికిత్సపొందుతూ మృతిచెందిన యువకుడి అంత్యక్రియలు శుక్రవారం ఉద్రిక్తతల నడుమ జరిగాయి. కంబాలపల్లి గ్రామానికి చెందిన కుక్కముడి సురేశ్ (28) మహబూబాబాద్ ఏరియా వైద్యశాలలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. గత కొదిరోజుల నుంచి కొత్తపేట గ్రామంలో నివాసముంటున్నాడు. ఈ నెల 13న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, కుటుంబ సభ్యులు మహబూబాబాద్‌లో ఓ దవాఖానలో తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. భూమి విషయంలో కొందరు బెదిరింపులకు పాల్పడడంతో మనస్తాపం చెంది తన కొడు మృతి చెందాడని సురేశ్ తండ్రి బాబూరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కాగా, ఈ కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేశామని, విచారణ కొనసాగుతుందని ఎస్సై తిరుపతి తెలిపారు . అయితే మృతి నేపథ్యంలో ఆందోళనలు జరిగే అవకాశముండడంతో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. పోలీసులు బందోబస్తు నడుమ స్వగ్రామంలో సురేశ్ అంత్యక్రియలు నిర్వహించారు.అతడికి భార్య అనూష, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సర్వపాప హరణం..జ్వాలాతోరణం

కురవి, నవంబర్ 15 : కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని జ్వాలాతోరణం వెలిగించడం ఆనవాయితీ. శుక్రవారం రాత్రి జ్వాలాతోరణాన్ని పూజారులు వెలిగించారు. ఆలయం మొత్తం దీపాలతో కాంతులీనింది. రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రమేశ్‌రెడ్డి, ఎంపీ బలరాంనాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ రాంచంద్రూనాయక్‌లు రాత్రి స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన జ్వాలాతోరణాన్ని రమేశ్‌రెడ్డి, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ వెలిగించారు.

కురవి: వీరభద్రుని సన్నిధిలో జ్వాలాతోరణాన్ని వెలిగిస్తున్న రమేష్‌రెడ్డి, ఎంపీ, విప్

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్ : కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని ముడుపుగల్, అయోధ్య, అమనగల్, పర్వతగిరి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ముందస్తుగా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ధాన్యంలో తాలు, దు మ్ము, మట్టి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భగవాన్‌రెడ్డి, ఏడీఏ శ్రీనివాస్, ఏవో తిరుపతిరెడ్డి, ఏపీఎం తిలక్, సుమలత, నారాయణసింగ్, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, ఇస్లావత్ బాలాజీనాయక్, రాజు, కృష్ణ పాల్గొన్నారు. .


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రైతును నిండాముంచిన కాంగ్రెస్

బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్‌రెడ్డి

ఇనుగుర్తి, నవంబర్15 : రైతును రాజు చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి న కాంగ్రెస్ సర్కారు, వారిని నిండా ముంచిందని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చిన్ననాగారంలో ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రాజును చేయడానికే ధాన్యం సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందనడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక డిసెంబర్ 9 నాటికే రూ.2లక్షలు రుణమాఫీ చేస్తానని రైతులను మోసం చేసిందన్నారు. వానకాలం పంట చేతికొచ్చినా రైతుభరోసా ఇవ్వకపోవడమే రైతును రాజును చేయడమా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

తొర్రూరు:సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా నాయకుడు విజయసారథి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు విశ్వేశ్వరరావు అన్నారు. శుక్రవారం తొర్రూరులోని లయన్స్ భవన్‌లో సీపీఐ తొర్రూరు మండల సమి తి సమావేశం యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. శత జయంతిలోకి అడుగుపెడుతున్న ఏకైక జాతీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. శతజయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి పేరుబోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

దాతల సహకారం అవసరం

పెద్దవంగర : వ్యాధిగ్రస్తులకు దాతల సహకారం ఎంతో అవసరమ ని మెడికల్ ఆఫీసర్ జ్వలిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పెద్దవంగర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో నిరుపేదలైన వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముం దుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రతినిధులు రేణుక, శ్రీనివాస్, సతీశ్, కవిత పాల్గొన్నారు.

భీమునిపాదం అభివృద్ధికి సహకరిస్తా

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

గూడూరు : భీమునిపాద జలపాతాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతుగా సహకరిస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం భీమునిపాదం జలపాతాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భీమునిపాదం నుంచి జలధారగా వచ్చే నీటిపై సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో కిరణాలు పడినప్పుడు నీరు ఇంద్రధనస్సు రంగులో కనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మహబుబాబాద్ డీఎఫ్‌వో విశాల్ , ఎంపీడీవో వీరస్వామి, ఎంఆర్వో శ్వేత, ఎఫ్ఆర్వో సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

భీమునిపాదం వద్ద హుస్సేన్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న అధికారులు

పర్మిషన్ రద్దు చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 15 : పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో ఎయిర్‌టెల్ టవర్ ఏర్పాటుకు పర్మిషన్ రద్దు చేయాలని సీపీఎం టౌన్ వన్ కార్యదర్శి రావుల రాజు అన్నారు. శుక్రవారం ఆర్టీసీ కాలనీలో ఆయన మాట్లాడుతూ.. నివాసాల మధ్య ఎయిర్‌టెల్ టవర్‌ను నిర్మిస్తే పిల్లలు, వృద్ధులకు రేడియేషన్ సమస్య ఉంటుందన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు టవర్ పర్మిషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి, యాకయ్య, తోట శ్రీను, పుల్లారెడ్డి, నరేశ్ పాల్గొన్నారు.

మంచి పుస్తకం మిత్రుడితో సమానం

మహబూబాబాద్ రూరల్ : మంచి పుస్తకం మంచి మిత్రుడితో సమానమని డీఈవో రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ విజయేందర్, రవి, వీరేందర్, భూలక్ష్మి, అశోక్, అనిల్, సతీశ్ పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం ఐక్యంగా పోరాడాలి

కేసముద్రం, నవంబర్ 15 : వర్గీకరణ కోసం మాదిగలు ఐక్యంగా పోరాడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్ల పోరాటం తర్వాత సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం మాదిగలను మోసం చేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపాక శంకర్, కంటిపూడి అరుణ్‌కుమార్, వల్లందాస్ రవి, సంజీవ పాల్గొన్నారు.

నమ్మించి.. మోసం చేసి..

కేసముద్రం, నవంబర్ 15 : డబ్బులు ఫోన్ పే చేశానని సెల్‌ఫోన్ స్క్రీన్ చూపించి మోసం చేసిన ఘటన కేసముద్రం మండలంలో శుక్రవారం జరిగింది. మండల కేంద్రానికి చెందిన సుందర వెంకన్న టైర్ల షాపునకు గుర్తు తెలియని వచ్చాడు. ద్విచక్రవాహనాలకు సంబందించిన రెండు టైర్లు కావాలని అడుగగా, వెంకన్న రూ.3800 అవుతుందని తెలిపాడు. రూ.3800 ఫోన్ పే కొట్టినట్లు సదరు వ్యక్తి తన సెల్ ఫోన్‌లో స్క్రీన్ చూపించి, టైర్లు తీసుకొని వెళ్లాడు. తీరా ఫోన్ పేలో వెంకన్న డబ్బులు పరిశీలించగా ఖాతాలో జమ కాలేదు. టైర్లు తీసుకెళ్లిన వ్యక్తి ఉద్దేశపూర్వకంగానే మోసం చేశాడని, డబ్బులు ఫోన్ పే చేసినట్లు చూపించి వెళ్లిపోయాడని వెంకన్న తెలిపాడు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా అనిల్

డోర్నకల్, నవంబర్ 15 : ఎమ్మార్పీఎస్ డోర్నకల్ మండల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం సమీపంలో జరిగిన సమావేశంలో జాతీయ నాయకుడు, డోర్నకల్ మండల ఇన్‌చార్జి గుగ్లిళ్ల పీరయ్య ఆధ్వర్యంలో కమిటీ మండల అధ్యక్షుడిగా మాతంగి అనిల్, ఉపాధ్యక్షులుగా దారమళ్ల శ్రీను, మల్లయ్య, కందుల మధు, అధికార ప్రతినిధిగా బర్గల రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పుట్టల చందును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్టల వెంకటేశ్వర్లు, కందిపాడు భిక్షపతి పాల్గొన్నారు.

భూములకు రక్షణ కల్పించాలి

గూడూరు, నవంబర్ 15 : తమ భూములకు రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కత్తి వెంకన్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌కు శుక్రవారం గూడూరులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. జిల్లాలో కొంతమంది నకిలీ ధ్రువ పత్రాలను సృష్టించి ఎస్టీ, ఎస్సీ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. అధికారులకు డబ్బుల ఆశచూపి అక్రమంగా అనుమతులు పొందారని, ఉన్నతాధికారులకు చెప్పినా ఫలితం లేదన్నారు. తమ భూముల విషయమై ఎస్టీ కమిషన్ సభ్యుడికి విన్నవించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడ రమేశ్‌నాయక్‌తోపాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్ల పరిశీలన

తొర్రూరు : మండలంలోని మడిపెల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు, వాటిలో నివాసముంటున్న వారి వివరాలను తహసీల్దార్ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో ఇండ్లు, నివాసముంటున్న వారి వివరాలను పరిశీలించినట్లు తెలిపారు.

గడువులోపు సర్వే పూర్తి చేయాలి

చిన్నగూడూరు, నవంబర్ 15 : సమగ్ర కుల గణన సర్వే గడువు లోపు పూర్తి చేయాలని జడ్పీ సీఈవో పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండలంలోని విస్సంపల్లి గ్రామంలో కొనసాగుతున్న సమగ్రసర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. తప్పులు లేకుండా కుటుంబాల వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, పంచాయతీ సిబ్బంది, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

డ్రైవర్ అజాగ్రత్తతోనే తన భర్త మృతి

చర్యలు తీసుకోవాలని పీఎస్‌లో ఫిర్యాదు చేసిన భార్య

మరిపెడ, నవంబర్ 15 : మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ వద్ద గురువారం(ఈ నెల 14న) ట్రాక్టర్ బైక్‌ను ఢీకొని విస్సంపల్లికి చెందిన బొమ్మ రాము మృతి చెందాడు. కాగా, తన భర్త మృతికి ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్తే కారణమని రాము భార్య సరస్వతి శుక్రవారం మరిపెడ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తన భర్త ఇంటి నుంచి మరిపెడకు వెళ్తుండగా ఎల్లంపేట స్టేజీ వద్ద ట్రాక్టర్ రాంగ్‌రూట్‌లో వచ్చి బైక్‌ను ఢీ కొట్టడంతో తల, కాళ్లకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రిపోర్టర్ బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

తీవ్రగాయాలు.. దవాఖానకు తరలింపు

సుధాకర్‌ను పైకి లేపుతున్న స్థానికులు

కురవి, నవంబర్ 15: ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న గంగారపు సుధాకర్ బైక్‌పై వెళ్తుండగా ట్రాక్టర్‌తో కావాలనే ఢీకొట్టిన ఘటన సీరోలు మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. బాధితుడు సుధాకర్ కథనం ప్రకా రం... సీరోలు గ్రామానికి చెందిన గంగారపు సుధాకర్ డోర్నకల్ నియోజకవరంలోని ఓ చానల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే బైక్‌పై పంట పొలానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన పత్తి అంతయ్య ట్రాక్టర్‌తో ఎదురుగా వచ్చి బైక్‌ను ఢీకొట్టాడు. సుధాకర్ కిందపడిపోగా, గమనించిన అంతయ్య ట్రాక్టర్‌ను వెనక్కి తీసుకొని కిందపడిపోయిన సుధాకర్‌ను మళ్లీ ఢీ కొట్టడానికి ప్రయత్నిస్తుండగా, గమనించిన సుధాకర్ రోడ్డు పక్కనే ఉన్న ఎస్సారెస్పీ కాల్వలో పడిపోయాడు. ఈ ఘటనను చూసిన జనం ఒక్కసారిగా అక్కడికి చేరుకోగా, అంతయ్య పరారయ్యాడు. తీవ్ర గాయాలైన సుధాకర్‌ను మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించారు. కాగా, ఇద్దరి మధ్య గతంలో భూ పంచాయతీ ఉన్నట్లు తెలుస్తున్నది.

గుండెపోటుతో విద్యుత్ ఉద్యోగి మృతి

యార రాజు(ఫైల్)

గూడూరు, నవంబర్ 15 : గుండెపోటుతో విద్యుత్ ఉద్యోగి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో గురువారం సాయంత్రం జరిగింది. మండల కేంద్రానికి చెందిన యార రాజు(42) విద్యుత్‌శాఖలో ఎంఆర్‌టీ విభాగంలో టెస్టర్ గ్రేడ్-2 ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గురువారం సా యంత్రం గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు హనుమకొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెం దాడు. రాజు మరణ వార్త విన్న మండల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి రాజు మృతదేహాన్ని చూసి విలపించారు. పలువురు రాజకీయ నాయకులు, ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు, ఉద్యోగులు నివాళులర్పించారు. రాజుకు భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.